బుద్ధాదిత్య మొహంతిపై ఫిర్యాదు

కొత్తగూడెం, అక్టోబర్21(కెరటం ప్రతినిధి)

బుద్ధాదిత్య మొహంతి వివాదాస్పద పోస్టులో బిష్ణోయ్ తదుపరి టార్గెట్స్ రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అని అన్నారు. ఆయన ఫేస్ బుక్‌లో పెట్టిన పోస్ట్ జర్మనీలో గెస్టాపో ఉంది.. ఇజ్రాయెల్‌లో మొసాద్ ఉంది.. యూఎస్ఏలో సీఐఏ ఉంది.. ఇప్పుడు భారత్‌లో లారెన్స్ బిష్ణోయ్ ఉన్నారు.. ఆ జాబితాలో నెక్స్ట్ టార్గెట్ ఒవైసీ, రాహుల్ గాంధీ ఉన్నారు.' అని బుద్ధాదిత్య పోస్ట్ చేశారు. మొహంతి చేసిన ఈ పోస్ట్ పై కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అయిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర నాయాక్ అతనిపై 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పేస్ బుక్‌లో పెట్టిన పోస్ట్‌ను కూడ ఫిర్యాదుతో పాటుగా జతచేసి మొహంతిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. జైల్లో ఉన్న గ్యాంగ్ స్టార్‌ను కీర్తిస్తూ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పోరాడే రాహుల్ గాంధీపై తన అక్కసును బహిరంగంగా చేసిన బుద్ధాదిత్య మొహంతిపై కేసు నమోదు చేయాలనీ సురేష్ నాయాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జీనుగు అరుణ్, భూక్యా దీవకర్, సాయి, షేక్ మొహిన్ తదితరులు పాల్గొన్నారు.

రిచీ రాఫెల్ బయోటెక్‌కు

ఇండియా ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్, అక్టోబర్21(కెరటం ప్రతినిధి)

అత్యాధునిక బయో శానిటేషన్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన రిచీ రాఫెల్ బయోటెక్‌కు ప్రతిష్టాత్మక 'ఇండియా ఎక్సలెన్స్ అవార్డు - ఎన్విరాన్మెంటల్ ఎంటర్‌ప్రైజ్ ఆఫ్ ది ఇయర్ 2023-24' వరించింది. హైదరాబాద్, సోమాజిగూడలోని ది పార్కులో నిర్వహించిన అవార్డుల వేడుకలో రిచీ రాఫెల్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పిడింట్ల చంద్రశేఖర్ రెడ్డికి లెజెండరీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఈ అవార్డును అందజేశారు. రిచీ రాఫెల్ బయోటెక్ విషపూరిత రసాయనాలు వాడకుండా సేంద్రీయ బయో-ఎంజైమ్స్‌ను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుతుంది. ఇది ఈ సంస్థను గ్రీన్ టెక్నాలజీ రంగంలో ప్రముఖ స్థానంలో నిలబెట్టింది. శానిటేషన్, హైజీన్ కోసం పర్యావరణ అనుకూల కృషిని ఈ అవార్డు గౌరవిస్తుంది. ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ చంద్రశేఖర్ అభివృద్ధి చేసిన ఈ విసూత్న రసాయన రహిత పరిష్కారం పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపనుందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. భూమాతను పరిరక్షిస్తే శుభ్రమైన, పచ్చదనంతో కూడిన భవిష్యత్తుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పిడింట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అను గుణంగా వ్యాపారాన్ని నిర్వహించడం మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ ప్రయాణం సవాళ్లతో

కూడుకున్నప్పటికి, ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు. మా ఉత్పత్తులు సుస్థిర పరిష్కారాలు అందించాలన్న స్థిర నిశ్చయంతో ఉన్నామన్నారు. మా కృషికి గుర్తింపు లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. లెజెండరీ క్రికెటర్ గవాస్కర్ నుంచి ఈ గౌరవం అందుకోవడం ఒక ప్రత్యేకమైన విజయంగా భావిస్తున్నానని తెలిపారు. బయోరికో అనేది నేలలో ఉండే సూక్ష్మజీవులు అన్నారు. ముఖ్యంగా బ్యాక్టీరియా, ఫంగి మిశ్రమం, ఇవి వివిధ రకాల కాలుష్యాలను సేంద్రీయ వ్యర్థాలను క్రమంగా క్షీణించడానికి ప్రసిద్ధి చెందాయన్నారు. పలు రకాల ఆపథోజెనిక్ కాని, ప్రోబయోటిక్ జాతుల మిశ్రమం అన్నారు. ఈ ఉత్పత్తులు లాభదాయకమైన జీవ సూక్ష్మజీవులను కలిగి ఉంటాయన్నారు. ఇవి నదులు, చెరువులు, నాళాలు, మురుగు శుద్ధి కేంద్రాలు (ఈటీపీ), మలిన జల శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) వంటి ప్రాంతాలలో వ్యర్థాల క్షీణతకు ప్రభావవంతంగా పని చేస్తాయన్నారు. సెప్టిక్ ట్యాంకులు, మూత్రశాలలు, పాత్రలు శుభ్రపరచే నాళాలు, కిచెన్ సింకులు, కొవ్వు, నూనె, గ్రీజ్ ట్రాప్స్, చెరువుల బయో రిమీడియేషన్, ఘన వ్యర్థాల నిర్వహణలో వ్యర్థాల క్షీణత, దుర్వాసన నియంత్రణకు ఈ ఉత్ప త్తులు సమర్థవంతంగా ఉపయోగపడతాయని తెలిపారు. రిచీ రాఫెల్ బయోటెక్ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నివారణ, అంటువ్యాధుల నివారణలో ముందంజలో ఉన్నామన్నారు. ముఖ్యంగా మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర సహా మతపరమైన సమావేశాల సమయంలో అంటువ్యాధులు వ్యాప్తి చెందడం ఆనవాయితీగా ఉందని తెలిపారు. రిచీ రాఫెల్ బయోటెక్ అటువంటి ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టిందన్నారు. ఈ సంస్థ ప్రావీణ్యం తిరుమల తిరుపతి దేవస్థానం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, హైదరాబాద్ వాటర్ సప్లై అండ్ సెవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బీ), హైదరాబాద్ మెట్రో రైలు (హెచ్ఎంఆర్ఎల్) వంటి ప్రతిష్టాత్మక సంస్థలు, తాజ్ తిరుపతి, ట్రైడెంట్ హోటల్స్, పార్క్ హయత్ హైదరాబాద్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), కేంద్రీయ విద్యాలయ సంఘతన్ వంటి ప్రముఖ ఖాతాదారుల విశ్వాసం చూరగొన్నామని తెలిపారు.

9553497526

సేఫ్టీ జిఎంను కలిసిన ఐఎన్‌టియూసి నాయకులు

కొత్తగూడెం, అక్టోబర్21(కెరటం ప్రతినిధి)

ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో సింగరేణి సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాసని ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్, మినిమం వేజ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్‌టియూసి కొత్తగూడెం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్లు చిదంబర రావు, ఎండి రజాక్ వారి ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గతంలో కొత్తగూడెం ఏరియా నందు మేనేజర్‌గా, ఇతర ఏరియాలలో జియంగా సేవలందించారని, సేఫ్టీ, కార్మిక అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి రాజేశ్వరరావు, ఎస్.కె గౌస్ చిలకరాజయ్య, నటరాజ్, మహేష్, సంజిత్, శేఖర్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రాస్ కంట్రీ పోటీలో ప్రియదర్శిని విద్యార్థికి మొదటి స్థానం

కొత్తగూడెం, అక్టోబర్21(కెరటం ప్రతినిధి)

కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీ. జీ కళాశాలకు చెందిన బి.కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి సవీన్ బాబు తెలియజేసినారు. ఈ సందర్భముగా అఖిల్‌ను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామ నేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న ఆటో డ్రైవర్ తోడుగా నిలిచిన తోటి డ్రైవర్లు

కొత్తగూడెం, అక్టోబర్21(కెరటం ప్రతినిధి)

అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్‌కు తోటి ఆటో డ్రైవర్లు బాసటగా నిలిచారు. అకస్మాత్తుగా గుండెకు సంబంధించిన ఇబ్బందితో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాజేష్ అనే డ్రైవర్‌కు తాను కొంతకాలం ఆటో నడపలేడని గ్రహించి, కుటుంబ పోషణ భారమవుతుందని తెలుసుకొన్న తోటి డ్రైవర్లు ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు దాతల సహాయంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రి కృష్ణ, బజ్జాని, మాటేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.